

“ఏ మిత్రా ఆ అనూరాధ వైపు అలా చూస్తున్నావ్? ట్రై చేస్తున్నావా?” ఓరగా చూస్తూ అడిగాడు చంద్ర.

వశిష్ఠకి చాలా కంపరంగా అనిపించింది. అతని భాషా, భావమూ. సీరియస్‌గా చూసి “పిచ్చిమాటలు మాట్లాడకు. నేను చూస్తున్నది ఆ అమ్మాయి వంక కాదు. ఆ అమ్మాయి చేతిలో పుస్తకాల వంక. ఆమె చేతిలో షీగ్లే పుస్తకం వుంది. లైబ్రరీలో నాకు దొరకనిది ఆ అమ్మాయికెలా దొరికిందా అని ఆలోచిస్తున్నాను...”

“ఏదీ.. నా కళ్ళలోకి సూటిగా చూడు” అన్నాడు చంద్ర. వశిష్ఠ చూశాడు.

“నువ్వు నిజంగా చూస్తోంది ఆ పుస్తకాలనా? ఆ అమ్మాయిని కాదా?”

“కాదు”

గ్రౌండులో వున్న గట్టుమీది నుంచి దిగిపోతూ “ఓరి నాయనో.. నువ్వు నాతో తిరగాల్సిన వాడివి కాదురా బాబూ. అందుకనే అప్పుడప్పుడూ అంటూంటాను. నీకు రాదు. ప్రేమించటం తెలీదు. నువ్వు ప్రేమించలేవు. నీకసలు ప్రేమించటం చాతకాదు – చాతకాదంతే –”

అక్కడ్నుంచి వెళ్ళిపోతున్న చంద్రాని చూస్తూ అనుకున్నాడు వశిష్ఠ.

అసలు ‘ప్రేమించటం’ అంటే – ?

* * *

డిసెంబరు 14

రాత్రి 11.10

నిద్రపట్టడం లేదు.

# జెలసీ

పి.వి. రామకృష్ణ

చంద్రా గాడి మాటలే గుర్తొస్తున్నాయి. వాడి మాటలు నిజమేనా? నాకు ప్రేమించటం నిజంగానే తె...లీ...దా? లేదు - తను ప్రేమించాలి. ఈ ప్రపంచంలో ఎవరిని ప్రేమించినా ప్రేమించలే కపోయినా -

నాన్నని మాత్రం ప్రేమించాలి.

నాన్న. అందరూ అమ్మ - అమ్మ అంటారు. కానీ నాకా అమ్మ ఎలా వుంటుందో తెలీదు. నన్ను కన్న వారానికనుకుంటాను. నాన్నకి నన్ను అప్ప గించేసి దేవుడి దగ్గరకు వెళ్ళిపోయింది. కానీ నాన్న ప్రేమలో లేనిది, అమ్మ ప్రేమలో వున్నది ఏమిటో అనే ఊహ కూడా నాకు రానంతగా ఎంత ప్రేమగా పెంచాడు నాన్న. అమ్మ అనే పదం విన్నా కూడా నాన్నే గుర్తొస్తాడు.

ఇలా అర్ధరాత్రి దాకా కూర్చుని తలుపు గడియ పెట్టుకుని డైరీ వ్రాసుకుంటోంటే అప్పుడప్పుడూ తిడతాడు. "కానీ నాన్నా! నాకేదైనా బాధేసింది అని తెలిస్తే నువ్వు విలవిలలాడిపోతావే, మరి నాలోని ఆ ఆవేదనాత్మక భావాలు ఎవరితో చెప్పుకోను? అందుకే డైరీలో వ్రాసుకుంటాను" అనుకుంటాను.

నేను అయిదో క్లాసులో వుండగా అను కుంటాను, ఒకసారి ఫ్రెండ్ ఇంట్లో వీసీపీ పెట్టి సిని మాలు వేశారు. నాన్న పర్మిషన్ తీసుకుని రాత్రి వాళ్ళింటికి వెళ్ళి చూశాను. రాత్రి ఒంటిగంటకను కుంటాను. ఒక భయంకరమైన దెయ్యం సినిమా వేశారు. థ్రిల్లుకి, అరగంట చూసేసరికి గుండె ఆగి నంతపనయ్యి, దడుసుకుని ఇంటికి పరుగుతీశాను.

ఇంటికెళ్ళేసరికి నాన్న నిద్రపోకుండా బయట వరండా మీద కూర్చుని నాకోసం ఎదురుచూస్తు న్నాడు. నేను కనిపించగానే "వచ్చావా. నువ్వు లేక పోతే నిద్ర పట్టట్లేదురా" అన్నాడు.

"నాన్నా.. నాన్నా దెయ్యం..." అంటూ ఆయన ఒళ్ళో వాలిపోయి సినిమా గురించి చెప్పాను. ఏదో వీబూది పెట్టి 'ధూం ధూం మహంకాళీ - దెయ్యం పో - ' అని అరిచి తన కౌగిట్లో దాచేసుకుని పడుకోబెట్టాడు.

అద్భుతం!

నిజంగా నాన్న కౌగిట్లో అంత సెక్యూరిటీ వుంటుందా! అనిపిస్తుంది ఇప్పటికీ తలుచుకుంటే. ఎంత నిర్భయంగా హాయిగా నిద్రపోయానో! 'బోడి దెయ్యాలేం చేస్తాయ్ - మానాన్న వుండగా' అనేది - అది చిన్ననాటి అమాయకత్వమో మూర్ఖ త్వమో కాదు.

నమ్మకం. ప్రేమకే పునాది నమ్మకం అనేది ఏ భావంతో చెప్తారో తెలీదు కానీ - నాన్న మీద ఆ వయసులో ప్రేమకన్నా, నమ్మకం - ఇష్టం ఎక్కు వగా వుండేవి...

... ... ... ...

## కృతజ్ఞతలు

కొమ్మూరి సాంబశివరావు స్మారకంగా, నవ్య వీక్లి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న కథల పోటీలో చాలా మంది కథకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గడువు తేదీకి మూడు వందలకు పైగా కథలు మాకు చేరాయి. ఇప్పటికే లబ్ద ప్రతిష్ఠులైన రచయితలతో బాటు, పలువురు వర్ధమాన రచయితలు కూడా పాల్గొన్నారు. నవ్య పోటీ కథలను పరిశీలించి ఫలితాలను నవ్య దీపావళి సంచికలో ప్రచురిస్తాము. సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథల జాబితాను కూడా తెల్పుతాము. పోటీలో పాల్గొని, విజయవంతం చేసిన కథా రచయితలకు మా ధన్యవాదాలు. అందరికీ శుభాకాంక్షలు తెల్పుకుంటున్నాం.

- నవ్య వీక్లి.


# నాకు పంటి సమస్య లేదే? దంతవైద్యుడ్ని ఎందుకు కలవాలి?



ఆధునిక దంత వైద్యం

డా॥ పి.వి. పార్థసారథి,
M.D.S.,F.A.A.C.D. (USA)
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

ఇది చాలా మంది నన్ను అడిగే ప్రశ్న. సమస్య ఉందని తెలిస్తేనే కదా డాక్టరుదగ్గర కెళ్ళేది? ఆరోగ్యం గురించి అవగాహన అంతంత మాత్రమే ఉన్న మన సమాజంలో ముందు జాగ్రత్త గురించి మాట్లాడడం అతిశయోక్తిలా అనిపిస్తుంది. కాకపోతే ఈ రోజు దంత సమస్యలలో కొన్ని ఉదా॥ నోటి దుర్వాసన, ఎత్తు పళ్ళు, రంగుమారిన పళ్ళు వంటివి కేవలం ఆరోగ్య సమస్యలుగానే కాకుండా సాంఘీక సమస్య లుగా కొన్నిచోట్ల మానసిక సమస్యలుగా కూడా తయారవుతున్నాయి. కనుక ముందు జాగ్రత్తపడటం ఎంతైనా అవసరం. ఒక సర్వే ఇలా చెబుతుంది. జీవిత కాలంలో దంతవైద్యుడ్ని కలుస్తున్న వారు కేవలం 4 శాతమే! మిగిలిన 96 శాతం మంది తాము దంతవైద్యుడ్ని కలవాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు!!

**సమస్యలు ముదరకూడదనే..**

అన్ని ఆరోగ్య సమస్యల్ని అటుంచి దంత సమస్య లు మాత్రం బాగా ముదిరిన తరువాతనే వైద్యుడ్ని కలుస్తుంటాం. పంటి నొప్పి వచ్చిందంటేనే పరిస్థితి చెయ్యి దాటుతోందని అర్థం. నొప్పిరాగానే డాక్టర్ని కోరేది పన్ను పీకేయమనే. కారణం వెంటనే నొప్పి తగ్గిపోతుందని. మరికొంతమంది నొప్పి ఉన్నా డాక్ట రు దగ్గరికి పోరు, పోతే పన్ను పీకేస్తాడనే భయం. ఆధునిక దంత వైద్యంలో పన్ను పీకనవసరం లేకుం డా ఎన్నో చికిత్సలు ఉన్నాయి.పన్ను పుచ్చడం నల్లటి మచ్చలా పంటిపై మొదలై రంధ్రం ఏర్పడి నొప్పి వచ్చేదాకా సుమారు 3 సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. ఈ మూడు సంవత్సరాల మధ్య కాలం లో డాక్టరు దగ్గరికెళ్ళి పరీక్ష చేయించుకున్నా లేదా నోరు తెరచి మనమే అద్దంలో చూసుకున్నా కూడా పిప్పి పళ్ళు కనపడతాయి. అలాకాక నాకు నొప్పి లేదే డాక్టరు దగ్గరికి ఎందుకు పోవాలి?అని ఆలోచిస్తే చివ రకు పన్ను పీకించే దుస్థితి ఏర్పడుతుంది.

ప్రతి నలుగురిలో ముగ్గురికి చిగుర్ల నుంచి రక్తం కారడం అనే సమస్య ఉన్నట్లు అంచనా. మరి ఎంత మంది ఈ సమస్యపై వైద్యుడ్ని కలుస్తున్నారో చెప్పం డి? చిగుర్లు వాచిపోయి నొప్పి పెడుతున్నప్పుడో, పళ్ళు పూర్తిగా వదులైనప్పుడో దంత వైద్యుడు గుర్తు కొస్తున్నాడు. ఇక ఆ టైములో చికిత్స క్లిష్టమైనదే కాకుండా ఖర్చుతో కూడుకున్నది అవుతుంది. ఇదే విధంగా కాస్మోటిక్ దంత సమస్యల్లో కూడా. మన అందరికీ తెలిసిన విషయమే ఇది.60-70 శాతం దంత సమస్యలు వంశ పారంపర్యంగా పెద్దల నుం డి పిల్లలకు వస్తాయి. అవి ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు, వదులవడము కూడా. ఈ విధమైన సమస్యలతో జీవితకాలం బాధపడ్డ ఎంతో మంది తల్లిదండ్రులు పిల్లలు కూడా ఇబ్బంది పడకూడదని ఆలోచన ఎందుకు రాదో తెలియదు. ఇప్పటికి వారి పిల్లల అందమైన చిరునవ్వు గురించి ఆలోచించేది పెళ్ళీడు లోనే.

**మెయింటెనన్స్ ఎంతో అవసరం**

కొంతమంది ఇలా వాదిస్తారు. నేను రోజు బ్రష్ చేస్తూనే ఉన్నాను కదా! మరి పళ్ళెందుకు పాడవు తున్నట్లు? మరి కొందరంటారు 'నేనరగంట తోము తాను, నా మెయింటెనన్స్ అద్భుతంగా ఉంది'.ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి.మీ మెయింటెనన్స్ ఎ లా ఉందో చెప్పాల్సింది దంతవైద్యుడే కాని మీరు కాదు.బ్రషింగ్ అనేది అందరూ చేసే పనే అయినా శాస్త్రీయంగా చేస్తున్నారో, లేదో తెలుసుకోండి. కేవలం బ్రష్ చేసినంత మా త్రాన సరిపోదు. పళ్ళ మధ్య చేరుకున్న మురికిని తీసేయడానికి 'డెంటల్ ఫ్లాస్' వాడటం తప్పనిసరి. వీటితోపాటే రోజు కొకసారి మౌత్ వాష్ వాడాలి. వీటన్నిటి కంటే ముఖ్యమైనది సంవత్సరానికొకసారి ఇంట్లో అందరూ పోయి దంత వైద్యునిచే పరీక్ష చేయించుకోవాలి. వీలైతే స్కేలింగ్ చేయమని చెప్పాలి.

పార్థ ఉచిత దంత వైద్యశాల & రీసర్చి సెంటర్

600/44/77, పద్మావతి లే అవుట్, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, తిరుపతి. ఫోన్: 0877-2250555, 2250105

డైరీ వ్రాస్తున్న వశిష్ఠ ప్రక్కకు చూశాడు. టేబుల్ మీద – ల్యాంప్ ప్రక్కనుంచి మెల్లగా నడుస్తోంది బొద్దింక.

అతనికి ఆ బొద్దింకని చూస్తే ఇరిటేషను కలుగుతుంది. అది ఎప్పుడూ సరిగ్గా తను డైరీ వ్రాయడం మొదలుపెట్టిన పావుగంటకో పాతిక నిమిషాలకో వస్తుంది. ఇంట్లో ఆ ఒక్క బొద్దింకే వుంది. అది మాత్రం గ్యారెంటీ. అంత కన్నా ఐరనీ ఏమిటంటే – దాదాపు మూడు నెలలుగా తను దానిని చంపలేకపోతున్నాడు.

'ఇప్పుడు ఎలాగైనా చంపాలి' – అనుకుంటూపెన్ను ప్రక్కన పెట్టేడు. దానివంకే తీక్షణంగా చూస్తూ ప్రక్కనున్న అల్మైరాలోంచి పేపర్ వెయిట్ తీశాడు.

మెల్లిగా కదులుతోంది బొద్దింక.

కాస్త దగ్గరయ్యేడు.

మెల్లగా కదిలింది.

ఇంకా దగ్గరయ్యాడు. దానివంకే తీక్షణంగా చూస్తూ ఇంకా... ఇంకా దగ్గరయ్యాడు.

అది కదలలేదు. టేబుల్ వాసన చూస్తున్నట్లు నిలకడగా నిలబడింది.

ఎక్కడలేని పౌరుషం, ఆవేశం, పగ, ప్రతీకారం, కసీ, ఉక్రోషం – అన్నిటినీ కలిపి పేపర్ వెయిట్‌తో, లాగి బల్లమీద బలంగా కొట్టేడు.

పెద్ద శబ్దం.

ఆ ఊపుకి బల్లమీద పెన్సిలు జారి నేలమీద పడింది. ప్రక్క గదిలోంచి నాన్న ''నాన్నా! పండూ, పడుకో నాన్నా. నువ్వు లేకుండా నాకు నిద్రపట్టదని తెలుసు కదరా. రా నాన్నా!'' అని పిలిచాడు.

పేపర్ వెయిట్‌ని అలాగే – కసిగా నొక్కిపెట్టి ''ఒక్క అయిదు నిమిషాలు నాన్నా'' అన్నాడు వశిష్ఠ. మూడు నెలల నుంచి సతమతపెడుతున్న బొద్దింక – ఎంత దారుణంగా చచ్చిపోయిందా అన్నట్టు ముందుకు వంగి పేపర్ వెయిట్ మెల్లిగా తీశాడు.

దాన్ని తీయగానే, అక్కడ్నుంచి గబగబా పరుగెడుతూ పారిపోయింది బొద్దింక. హతాశుడై, పేపర్ వెయిట్ వంక చూశాడు. దాని అడుగున డిజైన్‌లా – పెద్ద బోరింగ్ గుండ్రంగా చేసి వుంది.

.... .... ....

.... .... ....

... ఏం వ్రాస్తున్నానూ!

ఆс. ఆ వయసులో నాన్నమీద ప్రేమకన్నా నమ్మకం, ఇష్టం ఎక్కువగా వుండేవి.

కానీ నాన్నని నా చిన్నప్పటినుంచి ఇప్పటివరకు గమనిస్తే, ఒక విషయం మాత్రం బాగా అర్ధమవుతుంది. అది నాకూ వర్తిస్తుందనుకుంటా.

మగవాడు పాతికేళ్ళు వచ్చేదాకా, తనే ఒక హీరో అయినట్టు – అమ్మాయిల విషయంలో ఒక స్పోర్ట్స్‌మెన్‌లా, ఫ్యామిలీ విషయంలో – తనమీదే కుటుంబం మొత్తం కేంద్రీకృతమై వుంది అన్న ఫీలింగ్‌తో వుంటాడు. పాతిక దాటినప్పటినుంచి నిజంగా జీవితమంటే ఏమిటో తెలుస్తుంది. జీవితమంటే సినిమాలలో చూపించింది కాదు – ఎంతో లోతుగా వుంటుంది – ఎంతో బరువుగా వుంటుంది – ఎంతో దారుణంగా వుంటుంది – అన్నిటికీ మించి 'ప్రాక్టికల్‌గా వుంటుంది' అన్న నిజం తెలియటం ప్రారంభమవుతుంది. చిన్నప్పటి నుంచి మనసులో పేరుకుపోయిన హీరోయిజాలు ఒక్కొక్కటీ తొలగిపోతాయి. బాధ్యతలు పెరుగుతుంటాయి.

ఈ క్రమంలో నలభై దాటిన సగటు మధ్యతరగతి మగవాడు కాస్త ఓదార్పుకోసం ప్రయత్నిస్తాడు. బాధ్యతల మధ్య నలిగిపోతూ – అవేమీ లేకుండా చిన్నపిల్లవాడిలా వుండాలనుకుంటాడు. జ్వరం వస్తే తన వాళ్లనుంచి ఓదార్పునీ, సాయాన్నీ కోరుకుంటాడు. ధైర్యం చెప్పాల్సిన వాళ్ళకి ధైర్యం చెప్తూ – కష్టమొస్తే సినిమా హీరోలా మేజిక్కులు చేయడానికి ప్రయత్నించకుండా తనవాళ్ళ నుంచి స్థైర్యాన్ని ఆశిస్తాడు.

... ఇవన్నీ అందరు మగవాళ్ళ విషయాల్లోనూ ఎంతవరకు నిజమవుతాయో తెలీదు. నేనైతే అలాగే జరుగుతుందని అనుకుంటున్నాను. ఎందుకంటే...

వారం క్రితం నాన్నకి జలుబు జ్వరం వచ్చింది.

ఎప్పుడూ అనేటట్టు 'నాకు జలుబురా – నీకు కూడా అంటుకుంటుంది. దగ్గరకు రాకు' అని అనలేదు. జ్వరంలో ''నాన్నా. పండూ... నాన్నా...' అని కలవరిస్తూ నన్ను గట్టిగా కౌగిలించుకుని నామీద చేతులూ కాళ్ళూ వేసి పడుకున్నాడు.

అప్పుడనిపించింది – ఆ వేడి కౌగిలిలో –



## ఆల్ ఇన్ వన్ – మేఘాకవాలే

మోడల్ మేఘా కవాలే ఆల్ ఇన్ వన్ గర్ల్. సంగీతంలో అందె వేసిన చెయ్యి. నాట్యం తెలుసు. అనేక ఫ్యాషన్ షోస్‌లో పాల్గొంది. రీతూ బెరీలాంటి ఫ్యాషన్ గురువుల ప్రశంసలు పొందింది. తనకిష్టమైన అబ్బాయితో కొన్ని గంటలపాటు డాన్స్ చేసి రికార్డ్ సృష్టించాలని ఈ అమ్మాయి కోరికట. అయినా, మేఘనాకి ఓపికుంటే మటుకు అన్నిగంటలపాటు డాన్స్ చేయడానికి ఆ కుర్రాడికి ఓపికుండొద్దూ! ఇంతకీ ఎక్కడున్నాడో ఆ కుర్రాడు

అరెరే... నేను ఈయనకు కొడుకులా కాకుండా, తండ్రిలా పుట్టివుంటే ఎంత బావుండేదీ అని. ఎందుకో తెలీదు.

నాన్నకి మరింత దగ్గరగా జరిగి ''తగ్గిపోతుంది నాన్నా. భయపడకు. నేనున్నానుగా'' అంటూ ధైర్యం చెప్పాను.

కానీ ఇలాంటప్పుడే – నేను తట్టుకోలేని – ఊహించలే..''

అతడు వ్రాయటం ఆపేశాడు. అతని కళ్ళ నిండా నీళ్ళు!

నాన్నా! నాన్నా!! నాన్నా!!!

నాకు నువ్వు జీవితాంతం కావాలి. ఎందుకీ దేవుడు వృద్ధాప్యం అనే శాపాన్ని ఇచ్చాడు? అంతటితో ఆగక మరణమనే నరకాన్ని ఎందుకు క్రియేట్ చేశాడు? నాకన్నా ముందు నువ్వు అమ్మ దగ్గరికి – నన్ను ఇలా ఒంటరివాడిని చేసి వెళ్ళిపోతే – అనే ఊహే ఎంత దారుణమో – అది నా గుండెని ఎంత వేదనకి గురిచేస్తుందో ఆ దేవుడికి తెలిసి వుండదంటావా.

నాన్నా!!! నీకు ఎన్నేళ్ళో నాకు తెలీదు. కానీ నేను మాత్రం దేవుడిని కోరుకుంటాను. 'మా నాన్నకన్నా ముందు నన్నే చంపేయి దేవుడా!' అని. నిన్ను ఒంటరివాడిని చేసేస్తానని నువ్వు కోప్పడి, బాధపడినా సరే. ఈ ఒక్క విషయంలో మాత్రం నిన్ను బాధపెట్టనీయ్...

నాన్న వయసు యాభై అయిదు వుండొచ్చు.

**అతని దవడ బిగుసుకుంది. ఎంత కసి కలిగిందంటే – ఎవరి మీదో తెలియని కసి – దానివంకే చూస్తూ ప్రక్కనున్న అల్మైరాలోంచి బరువైన తాళంకప్ప తీశాడు.**

**ఆపుకోలేని ఆవేశం – పగ, ప్రతీకారం – రౌద్రం – కసీ – అన్నిటినీ కలిపి – దీన్నీ ... దీన్నీ... దీన్నీ...**

ఇంకా పాతికేళ్ళ తరువాత –

అతడు వెక్కివెక్కి ఏడుస్తున్నాడు. నో! నో!! నో!!!

.... .... .... .... .... ....

అయిదు నిమిషాలకి పెద్ద వర్షం వచ్చి ఆగినట్టయింది.

అతడు కళ్ళు తుడుచుకున్నాడు.

తను చాలా మూర్ఖంగా – చాదస్తంగా ఏడ్చాడా? తనో పెసిమిస్టా? ఇదేదైనా సెంటిమెంటు ముదిరిపోతే కలిగే మానసిక వ్యాధా??

గట్టిగా తల విదిలించి పక్కకు తిరిగాడు.

బొద్దింక.

మెల్లిగా మళ్ళీ బల్లమీదకొస్తోంది.

అతని దవడ బిగుసుకుంది. ఎంత కసి కలిగిందంటే – ఎవరి మీదో తెలియని కసి – దానివంకే చూస్తూ ప్రక్కనున్న అల్మైరాలోంచి బరువైన తాళంకప్ప తీశాడు.

అతని కసిని పదింతలు చేస్తూ ఆ బొద్దింక వెనకాలే మరో చిన్న బొద్దింక కూడా వచ్చింది.

అంటే – ఇంతకాలం తను అనుకున్నట్టు ఉన్నది ఒక్క బొద్దింక కాదన్నమాట –

ఆపుకోలేని ఆవేశం – పగ, ప్రతీకారం – రౌద్రం – కసీ – అన్నిటినీ కలిపి –

దీన్నీ ... దీన్నీ... దీన్నీ...

అనుకుంటూ –

గురి తప్పకుండా – లాగి బలంగా – విసురుగా కొడుతూ –

చివరిక్షణంలో ఆగిపోయాడు.

తాళంకప్ప ప్రక్కనపడేసి, నేరుగా అక్కడినుంచి నాన్న దగ్గరికి వెళ్ళిపోయాడు. దుప్పట్లో దూరిపోతూ, నాన్నని గట్టిగా కౌగిలించుకుని – కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా –

''కొంచెం వుంటే ఎంత దారుణం జరిగేది. ఆ చిన్న బొద్దింకకి – అది నాన్నేమో కదా'' అంటున్నాడు.

* * *

అవునూ...

నాకు... నాకు ప్రేమించటం చేతకాదా...

అసలు 'ప్రేమించటం' అంటే –?

★

## వడగళ్లు ఎలా ఏర్పడతాయి?

అప్పుడప్పుడు వర్షంతో పాటు చిన్న చిన్న మంచుముద్దలు కూడా పడతాయని, వీటిని వడగళ్లంటారని మనకు తెలుసు. అసలు వడగళ్లు ఎలా ఏర్పడతాయో తెలుసా? ఆకాశం మేఘావృతమై, ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు వాతావరణం కూడా చల్లబడుతుంది కదా, అప్పుడు మంచుబిందువులు చల్లని గాలితో కలిసి ఒకదానిపై ఒకటి పొరలుగా ఏర్పడతాయి. వాన కురిసేటప్పుడు ఎండ కూడా తోడైతే గాలిలో వుండే విద్యుత్ ఘనీభవించిన ఈ మంచుబిందువులను ఆకర్షించి వాటిని వడగళ్లరూపంలో కిందకు పడేలా చేస్తుంది. గాలిలో నిట్టనిలువుగా వుండే విద్యుత్ తరంగాలు ఈ వడగళ్ల సైజును బాగా తగ్గించి వడగళ్లవాన తరచుగా కురవకుండా అదుపులో వుంచుతాయి.

## భలే సౌండ్‌బగ్



చెవులు హోరెత్తిపోయే శబ్దంతో లౌడ్‌స్పీకర్లు లేదా చాటర్‌బాక్స్‌లు పెట్టి మరీ పాటలు వినడం ఒకనాటి ఫ్యాషన్. పక్కవారికి డిస్టర్బెన్స్ లేకుండా హెడ్‌ఫోన్స్ పెట్టుకొని కావలసిన దానిని వినడం నిన్నటి ఫ్యాషన్. హెడ్‌ఫోన్స్, లౌడ్‌స్పీకర్లకు ప్రత్యామ్నాయంగా ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకొని వెళ్లేటందుకు అనువుగా వుండే అత్యద్భుతమైన సౌండ్‌బగ్‌లు నేడు రంగప్రవేశం చేస్తున్నాయి. వీటిని ఎం.పి 3 ప్లేయర్స్, పోర్టబుల్ సి.డి ప్లేయర్స్,లాప్‌టాప్‌లతో కలిపి ఉపయోగించుకోవచ్చు. పరిమాణంలో కంప్యూటర్ మౌజ్ కన్నా చిన్నదిగా వుండే ఈ సౌండ్‌బగ్ బాటరీ సాయంతో పనిచేస్తుంది. దీనిని హెడ్‌ఫోన్ సాకెట్‌లో పెట్టుకోవచ్చు.అలాగే దీనిని నున్నగా వుండే గ్లాస్‌డోర్స్‌పైన అతికించడానికి వీలుగా స్టిక్కర్‌లాంటి ఒక చిన్న రింగ్ వుంటుంది. దీనిని కిటికీ అద్దాలమీద, లేదా తలుపులపైన అతికిస్తే మనం కోరుకున్న సంగీతం, పాటలు లేదా కార్యక్రమాన్ని ఆస్వాదించచ్చు. దీనిలో శబ్దాన్ని మనం కావాలనుకుంటే బయటకు వినిపించేలా లేదా కేవలం మన ఒక్కరికి మాత్రమే వినపడేలా సర్దుబాటు చేసుకునే సౌకర్యం కూడా వుంది. ఇతర వివరాలకు *www.gadgets.co.uk* సైట్‌లో చూడవచ్చు.